# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 2 ఆగస్టు 2023 | 8 పేజీలు


## పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త*

నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్ పేట్, బంగల్‌పేట్, తిరుమల థియేటర్, మంచిర్యాల ఎక్స్‌రోడ్, శాంతినగర్, వైఎస్ఆర్ కాలనీలలోని డ్రైనేజీలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం రోజు పరిశీలించారు. నిర్మల్ పట్టణం మున్సిపాలిటీలోని వివిధ కాలనీలలో డ్రైనేజీలను పరిశీలించి నాళాలలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు.

2 లో..

## ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ



2లో...

అభ్యసన సామర్థ్యాల పెంపుకై ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగింపు

మూడు దశల్లో ఇవ్వనున్న శిక్షణ

*ఆదిలాబాద్ ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుకు, గుణాత్మక మార్పుకై ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలు తగ్గుతున్న నేపధ్యంలో 1 నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 23,179 ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. 2022, ఆగస్టు 15న ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సత్ఫలితాలు రావడంతో 2023-24 విద్యా సంవత్సరం కూడా అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. 2020లో వ్యాప్తి చెందిన కరోనా కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. రెండు విద్యా సంవత్సరాలు తీవ్రంగా నష్టపోయి చదవడం, రాయడంలో వెనుకబడ్డారు. సామర్థ్యాలు తగ్గడంతో ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. మూస పద్ధతిన కాకుండా పాఠ్య ప్రణాళికలను తయారు చేసి భోదనోపకరణాలతో భోదిస్తే విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతాయి.

## రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుంది



వివరాలు 2 లో..

- పెంబిలో గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి
- హాజరైన ఐటీడీఎ పీవో చాహత్ భాజ్‌పాయ్



*పెంబి, ప్రభాతవార్త :*

రైతులు సంఘటితమై ఒక శక్తిగా మారి ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజున పెంబి మండలంలో గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్‌పాయ్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. పెంబి మండలంలో 320 మంది గిరిజన రైతులు ఒకతాటిపైకి వచ్చి 32 లక్షల మూలధనంతో మండల స్థాయిలో ఒక సంస్థగా ఏర్పడడం చాలా గొప్ప విషయమని కలెక్టర్ వరుణ్‌రెడ్డి రైతులను కొనియాడారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నిర్మూలన కొరకే నిర్భంధ తనిఖీలు

మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్లడ్ కాలనీలో పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏసిపి తిరుపతిల ఆధ్వర్యంలో సీఐ సంజీవ్, ఎస్ఐ రవి కుమార్ 30 మంది.....



వివరాలు 2 లో..

## ఆపరేషన్ ముస్కాన్-9 ద్వారా 73 మంది... బాలల రక్షణ

జనవరిలో ఆపరేషన్ స్మైల్ ద్వారా 43, జులైలో 30 మంది బాల బాలికల రక్షణ



జిల్లా ఎస్పి కె. సురేష్ కుమార్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

జిల్లా వ్యాప్తంగా బాలల హక్కులను కల్పించడానికి ఆపరేషన్ ముస్కాన్-9 బృందం జూలై 1 నుండి 31 వరకు చేసిన రెస్క్యూ ఆపరేషన్ కృషి ఫలించిందని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లాలో రెండు డివిజన్‌లలో కలిసి మొత్తం 30 మంది బాలబాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్‌లో 17 మంది బాలురు, కాగజ్‌నగర్ డివిజన్‌లో 13 మంది బాలురు, ఇందులో మొత్తం 30 మంది బాలురే ఉన్నారు. జనవరిలో ఆపరేషన్ స్మైల్ ద్వారా 43 మంది బాలబాలికలను రక్షించగా ఇందులో 42 మంది బాలురు, ఒక బాలికల ఉంది. మొత్తంగా ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ , ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 73 మంది బాల బాలికలను రక్షణ కల్పించినట్లు ఎస్పీ తెలిపారు.

2 లో..

# ఆపరేషన్ ముస్కాన్-9 ద్వారా 73 మంది బాలల రక్షణ

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :**

**మొదటి పేజి తరువాయి :** జిల్లా వ్యాప్తంగా బాలల హక్కులను కల్పించడానికి ఆపరేషన్ ముస్కాన్-9 బృందం జూలై 1 నుండి 31 వరకు చేసిన రెస్క్యూ ఆపరేషన్ కృషి ఫలించిందన జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లాలో రెండు విడిజన్‌లలో కలిసి మొత్తం 30 మంది బాలబాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్‌లో 17 మంది బాలురు, కాగజ్‌నగర్ డివిజన్‌లో 13 మంది బాలురు, ఇందులో మొత్తం 30 మంది బాలురే ఉన్నారు. జనవరిలో ఆపరేషన్ స్మైల్ ద్వారా 43 మంది బాలబాలికలను రక్షించగా ఇందులో 42 మంది బాలురు, ఒక బాలికల ఉంది. మొత్తంగా ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ , ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 73 మంది బాల బాలికలను రక్షణ కల్పించినట్లు ఎస్పీ ఎతలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలీస్ శాఖ, విద్యాశాఖ రెవెన్యూ శాఖ, కార్మిక శాఖ బాలల రక్షణ విభాగం అధికారులు భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. ఈ అధికారుల అందరూ సమన్వయంతో జిల్లాలో ఉన్న కార్మికులను గుర్తించి వాళ్లని బడిలో చేర్పించేందుకు అందరూ కృషిచేశారని పేర్కొన్నారు. బాల కార్మికుల వ్యవస్థను ప్రోత్స హిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏళ్లలోపు



ఉన్న బాలలను పనిలో పెట్టుకున్న యజమానులకు జరిమాణాలు విధించారు. తల్లిదండ్రులకు పోలీసుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లో చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ పిల్లల్ని పనిలో పెట్టుకుంటే తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. మరల ఎవరైనా బాల కార్మికులను గుర్తించిన వారు డయల్ 100 లేదా 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి ఆసిఫాబాద్ డివిజన్‌లో ఇంచార్జి గా హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కాగజ్‌నగర్ డివిజన్‌లో ఎస్ఐ కళ్యాణ్‌లు ఇంచార్జిగా వ్యవహరించారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

<u>మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త</u>

**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్లడ్ కాలనీలో పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏసిపి తిరుపతిల ఆధ్వర్యంలో సీఐ సంజీవ్, ఎస్ఐ రవి కుమార్ 30 మంది పోలీస్ సిబ్బందితో నస్పూర్‌లోని ఫ్లడ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి సుధీర్ కేకన్ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. సరిగా వాహన పత్రాలు లేని మోటారు సైకిల్స్‌ను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ప్రజల రక్షణ, ప్రజలకు భద్రతా భావం, సెన్సాఫన సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకోవడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పలు రకాల పుకార్లను నమ్మకూడదని యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీఅవితం నాశనం చేసుకోవద్దు అన్నారు. వాహనాలు నడిపే టప్పుడు హెల్మెట్ ధరించాలని సూచి ంచారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సంబం ధించిన అన్ని ధ్రువ పత్రాలు కలిగి ఉండాలి అన్నారు. మహిళల, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించాలని వారిని గౌరవించాలన్నారు. ఏదైనా అత్యవసర ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమా చారం ఇవ్వాలని తెలిపారు. గ్రామలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ, కెమె రాలను అమ ర్చుకో వాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటు ందని, భద్రతా పరమైన అంశా లలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తు న్నాయని తెలిపారు. మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమా నాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే లేదా డయల్ 100కు ఫోన్ చేయలన్నారు. సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని వారి చేతిలో మోసపోయినట్లయితే వెంటనే 1930 లేదా డయల్ 100కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి, మంచిర్యాల సిఐ సంజీవ్, మంచిర్యాల పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజు, ఎస్ఐ రవి కుమార్, సంతోష్, హాజీపూర్ ఎస్ఐ నరేష్ విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుండి ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ

<u>ఆదిలాబాద్ ప్రభాతవార్త:</u>

**మొదటి పేజి తరువాయి :** కూడా అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. 2020లో వ్యాప్తి చెందిన కరోనా కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. రెండు విద్యా సంవత్సరాలు తీవ్రంగా నష్టపోయి చదవడం, రాయడంలో వెనుకబడ్డారు. సామర్థ్యాలు తగ్గడంతో ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. మూస పద్ధతిన కాకుండా పాఠ్య ప్రణాళికలను తయారు చేసి భోదనోపకరణాలతో భోదిస్తే విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతాయి. భోదనా విధానం కూడా సులువు అవుతుంది. భోదనోపకరణాలతో విద్యా భోదన చేస్తే ఉపాధ్యాయుల్లో కూడా పోటీతత్వం నెలకొంటుంది. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ క్రమంలోనే ఈ విద్యా స ంవత్సరం కూడా తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సులభతర భోదనకు కార్యాచరణ సిద్ధం చేశారు. నేటి నుండి ఈ నెల 8 వరకు దశల వారీగా ఉపాధ్యాయులకు మండల స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. నేడు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని 23 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 722 ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 2,3 తేదీల్లో తెలుగు, 4,5న గణితం, 7,8 తేదీల్లో ఇంగ్లీష్ సబ్జెక్టు టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఒక్కొక్క మండలానికి ఆరుగురు ఆర్‌పిలతో టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని 23 మండలాలకు 138 మంది రిసోర్స్‌పర్సన్‌లను నియమించారు. తరగతి గదిలో 45 నిమిషాలు భోదన, మరో 45 నిమిషాలు అభ్యసన కృత్యాలు సాధన చేయాలి. ఈ మేరకు విద్యార్థులకు వర్క్‌బుక్స్ కూడా పంపిణీ చేశారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. రోజు వారీ భోదన ప్రణాళికలు, పీరియడ్ ప్లాన్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ (టిఎల్ఎం)పై శిక్షణ ఉంటుంది. ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలల్లో ఇద్దరికి, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్న పాఠశాలల్లో ఒక్కరికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణను మండలాల్లో మండల విద్యాశాఖ అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో ఉపాధ్యాయులు అమలు చేయాల్సి ఉంటుంది. నిరంతరం తొలిమెట్టుపై పర్యవేక్షణ కొనసాగనుంది. శిక్షణ పూర్తి కాగానే పాఠశాలల్లో రెండవ విడత తొలిమెట్టు కార్యక్రమం అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల సంఖ్య మెరుగుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. గత నెల జూలై మాసమంతా పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యాభోదన చేసిన అనంతరం చెప్పిన పాఠాన్ని విద్యార్థులతో చదివించి వారిలో సామర్థ్యాల పెంపుకు కృషి చేశారు. అదే విధంగా లైబ్రరీ, క్రీడలకు ప్రత్యేక పీరియడ్ కేటాయించారు. దీంతో విద్యార్థులు గ్రంధాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారు. క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నారు. మన ఊరు - మన బడి పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కావడంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ కలిగింది. మరి కొన్ని పాఠశాలలకు కూడా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కలగ నున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం విద్యా రంగ పటిష్టతకు, విద్యార్ధుల సంక్షేమానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.

## పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్ పేట్, బంగల్‌పేట్, తిరుమల థియే టర్, మంచిర్యాల ఎక్స్ రోడ్, శాంతినగర్, వైఎస్ ఆర్ కాలనీలలోని డ్రైనేజీలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం రోజు పరిశీలించారు. నిర్మల్ పట్టణం మున్సిపాలిటీలోని వివిధ కాలనీలలో డ్రైనేజీలను పరిశీలించి నాళాలలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. నాళాలలో పేరుకుపోయిన మట్టి, చెత్తవల్ల నీరు సరిగా వెళ్లక రోడ్లపైకి వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, ఎంఆర్‌వో సుభాష్ చందర్, ఇరిగేషన్ అధికారి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్నివిధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుంది

<u>పెంబి, ప్రభాతవార్త :</u>

**మొదటి పేజి తరువాయి :** సంస్థను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్‌పాయ్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. పెంబి మండలంలో 320 మంది గిరిజన రైతులు ఒకతాటిపైకి వచ్చి 32 లక్షల మూలధనంతో మండల స్థాయిలో ఒక సంస్థగా ఏర్పడడం చాలా గొప్ప విషయమని కలెక్టర్ వరుణ్‌రెడ్డి రైతులను కొనియాడారు. యాజమాన్యం ఈ సంస్థను సరైన మార్గంలో నడిపి గిరిజన ప్రజలకు నాణ్యమైన ఎవరులు, పురుగు మందులతో పాటు అధికదిగుబడిని అందించగల నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం తరపున ఈ సంస్థకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని రైతులకు హామీనిచ్చారు. అనంతరం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారిని ఛాత్ భాజ్‌పాయ్ మాట్లాడుతు రైతుల డిమాండ్ మేరకు నాబార్డు ఐటీడీఎల సంయుక్త సహకారంతో ఈ గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంస్థకు అవసరమైన గోదాములను రాయితీపై నిర్మించి ఇచ్చేలాగా సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఐటిడిఎ తరపున గిరిజనులకు రాయితీపై మామిడి జామ, కొబ్బరి, మునగ, మొదలగు పండ్ల తోటలకు సంబంధించిన నాణ్యమైన మొక్కలను అతి తక్కువ ధరలకే అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సంస్థ అధ్యక్షులు భుక్యా టేకాజీ సంస్థ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ నాయక్ పాల్గొని ఐక్యమత్యంతో ఉండి అభివృద్ధి బాటలో పయనించాలని సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

**- కూలిపోయిన పసుపుల వంతెన పనులను ప్రారంభిస్తాం**

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

గత సంవత్సరం వరదలతో కొట్టుకుపోయిన పసుపుల వంతెన పనులను నెలరోజుల్లో ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి హామీనిచ్చారు. ఏడాది వరదలకు పంటలు భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం సాయం అందిస్తుందని తెలిపారు. జడ్పిటిసి జానుభాయి, ఏఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్ మండలంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవిత గోవింద్, సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, గిరిజన ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు టేకాజీ, గౌరవ అధ్యక్షులు గిరిధారి ప్రధాన కార్యదర్శి మహేంధర్, మాక్స్ చైర్మెన్ రామేశ్వర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, నాబార్డు డిడిఎం వీరభద్రమ్, ఎడిఎ సుజాత, స్పైయిస్ బోర్డు డిడి సుందరేశన్, తహసిల్దార్ శ్రీధర్, ఎంపిడివో సుధాకర్, రిలయన్స్ సిఆర్టి ఫౌండేషన్, డ్రీమ్ ఫౌండేషన్ ప్రతినిధులు , ఏఈవోలు రాజ్‌కుమార్, గంగజల, పుప్పాల మల్లేష్, మల్లెపెల్లి స్వామి, మహేంధర్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. మంగళవారం రోజు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డప్పులతో ర్యాలీగా నూతన కలెక్టర్ కార్యాలయం లోపలికి వెళ్లి ధర్నా చేసి జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజ ేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గత 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలో 50 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వేతనాలు పెంచి క్రమబద్ధీ కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో 2023 జూలై 6 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందన్నారు. తన మొండి వైఖరి వీడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరిపాలని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని మండిపడ్డారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీవో నెంబర్ 51ను సవరించాలని, కార్మికులందరికీ ప్రమాద భీమా 10 లక్షలు, సాధారణ భీమా ఐదు లక్షలు పోస్టాఫీసులో కట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ, చట్టాలను వర్తింపచేయాలని సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా కష్ట సమయంలో కూడా కార్మికులు ముందు వరుసలో ఉండి పనిచేసిన విషయం మర్చిపోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, శ్రీనివాస్, నాగరాజు, మహేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఆకాష్, నగేష్, దేవరావు, లింగన్న, స్వామి గోవిందు, నాగేష్, కారోబార్ సంఘం అధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం



**ఖానాపూర్, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వానికి ఆకర్షితులై మంగళవారం రోజున ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన పలువురు యువకులు భుక్యా జాన్సన్ నాయక్ నివాసంలో పార్టీ కండువా కప్పుకుని జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భుక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అమితంగా ఆకర్షణ చూపుతున్నారని, రాబోయే రోజుల్లో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేయడం ఖాయమని అన్నారు.

**జాన్సన్ నాయక్‌కు సన్మానం..**

ఖానాపూర్ పట్టణంలోని తాపీ మేస్త్రీల సంఘం భవనంలో తాపీ మేస్త్రీలు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీల సంఘం తరపున జాన్సన్ నాయక్‌ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి రాబోయే రోజుల్లో భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో ఖానాపూర్ నియోజకవర్గంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ నాయకులను బలపరుస్తామని తాపీ మేస్త్రీలు తెలిపారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకఉలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఈవీఎంలపై అవగాహన

**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ మండలం ముద్గల్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లపై ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈవీఎంలలో వేసిన ఓటును ప్రత్యక్షంగా ప్రజలు పరిశీలించారు. ఓటువేసే సమయంలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఎన్నికల్లో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ చందర్ భలేరావు, ఉప సర్పంచ్ ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది , గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## బాబా తాజుద్దీన్ ఉర్సు ఉత్సవాల పోస్టర్ విడుదల



**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని హజ్రత్ బాబా తాజోద్దీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సందల్ ఉర్సు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా తాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్ మల్లాస్ మాట్లాడుతూ నాగ్‌పూర్ హజరత్ బాబా తాజుద్దీన్ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాల సందన్‌ను ఈనెల 12వ తేదీ శనివారం రోజున నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఉదయం నుండి తదితర కార్యక్రమాలు చేసి మధ్యాహ్నం 4 గంటల నుండి 102వ సందల్ ఉర్స్ ఊరేగింపు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందల్ ఊరేగింపు స్థాని తాజ్‌నగర్ నుండి ప్రారంభమైన ప్రధాన వీధుల గుండా తిరిగి తాజ్‌నగర్‌కు చేరుకుంటుందని అన్నారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.డి నజీర్ అలీ, క్యాషియర్ షేక్ హైమద్, సంఘం సభ్యులు మహ్మద్ సమీర్, మహ్మద్ అక్బర్ , ఖాజా మోయినుద్దీన్, ఆబీద్ ఖాద్రి, వార్డు కౌన్సిలర్ ఎస్‌కె మహబూబ్, ఎంఎ వసీమ్,రఫీక్, సయ్యద్ హాజీ, పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :**

జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో మండల కోఆప్షన్ సభ్యులు కిజార్ హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కోనేరు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, సిర్పూర్ ఎమ్మెల్యే తనయుడు కోనేరు వంశీ, సర్పంచ్‌లు యాదగిరి బ్రహ్మయ్య, పిప్రె ప్రభాకర్, ఎంపిటిసి తుకారాం, ఉప సర్పంచ్ తోట మహేష్, వార్డు సభ్యులు ఇఫ్త్రాత్ హుస్సేన్, ప్రసాద్, సంతోష్, రాకేష్ మేస్త్రీ,ఎంపిటిసి అమిత్ , మాజీ సర్పంచ్ రామ్, కాగజ్‌నగర్ మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, జిల్లా వైద్యాధికారి నవేద్ అహ్మద్ ఖాన్, డాక్టరన అనూష, డాక్టర్ జోగేందర్, మాజీ మండల కోఆ ప్షన్ సభ్యులు అబ్దుల్ అఖిల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమాజీ, కిషక్షర్, అప్సర్ అహ్మద్ ఖాన్, నజర్ హుస్సన్, తిరుపతి, సయ్యద్ బిన్ సమద్, బొమ్మన శ్రీని ఆవస్, తరుణ్, రాజేశ్వర్, కోనేరు అభిమానులు, తదితరులు

## చిట్యాల ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో చిట్యాల ఐలమ్మ విగ్రహ భూమిపూజ కార్యక్రమం స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంనకు తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కో కన్వీనర్ సుంకెట పోశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జమీందారు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీర మాతా చిట్యాల ఐలమ్మ త్యాగాలు మరిచిపోలేనివని కొనియాడారు. ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, విడిసి సభ్యులు, రజక సంఘం నాయకులు, అవినాశ్, ముత్యం, రామకృష్ణ, సాయెంధర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు విధించవల్సి వస్తే ముందస్తు సమాచారం ఇవ్వండి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్ పట్టణంలో తరచుగా విద్యుత్‌శాఖ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోత విధించడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం వేళల్లో పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ప్రభుత్వ అధికారులకు, న్యాయవాదులకు వ్యాపార నిర్వాహకులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. పట్టణంలో ఏమైనపనుల వలన కరెంటు కోతలు విధించవల్సి వస్తే ముందస్తు సమాచారం ఇవ్వాలని, లేదా వాట్సప్ గ్రూపులలో అయిన ప్రజలకు ప్రజాప్రతినిధులకు సమాచారం అందిస్తే ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారని అన్నారు. కావున దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖానాపూర్ విద్యుత్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ వెంకటేష్‌కు వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల అధ్యక్షులు కౌన్సిలర్ కిశోర్ నాయక్, పారశ్ఞ జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు కదార్ల గంగనర్సయ్య, తోట సత్యం, సలీంఖాన్, జహీర్, సజ్జు, మురళీ, రవీంధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



# గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలి

**-శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి**

**-స్వచ్ఛత పక్వాడాలో శ్రీరాంపూర్ ఏరియాకు ప్రథమ బహుమతి**



నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు గైర్హాజరు లేకకుండా విధులు నిర్వర్తించాలిని, గైర్హాజరు ఉద్యోగులకు ప్రతి నెల గనుల పై ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి సూచించారు. మంగళవారం జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూలై నెలలో శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ ఉపరితల గనులు 72 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. గత నెలలో కురిసిన అధిక వర్షపాతం కారణాంగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నిర్ధేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. స్వచ్ఛత పక్వాడ 2023లో సింగరేణి వ్యాప్తంగా శ్రీరాంపూర్ ఏరియాకు ప్రథమ బహుమతి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోదావరి నీటి శుద్ధికరణ కొరకు 16.2 కోట్ల వ్యయంతో రాపిడ్ గ్రావిటీ ఫోర్స్ పిల్టర్ సిస్టం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు నిర్వహించిన 18 రక్తదాన శిబిరాల ద్వారా 720 మంది ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. గత నెల నిర్వహించిన రెండు క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ల ద్వారా 119 మంది ఉద్యోగులు క్వార్టర్స్ తీసుకున్నట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటివరకు 3353 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం రఘుకుమార్, డిజియం (ఐఈడి) చిరంజీవులు, ఇంచార్జి డిజియం (పర్సనల్) రాజేశ్వర్ రావు, సీనియర్ పిఒ కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**-నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు,యువత వాలీ బాల్ కిట్స్ పంపిణి**



వేమనపల్లి, ప్రభాతవార్త

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నేరాల నియంత్రణ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ 'పోలీస్ మీ కోసం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జైపూర్ ఏసీపి మోహన్ తెలిపారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు డిసిపి మంచిర్యాల సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపిఎస్ ఉత్తర్వుల ప్రకారం ఏసీపీ , సీఐ విద్యాసాగర్, ఎసఐ సుబ్బారావు రాజారాం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ పోలీసులు ఉన్నది ప్రజల రక్షణ కోసమే అని, ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చాలామంది యువకులు ఆన్‌లైన్ మోసాలకు బలవుతున్నారని, సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని యువతకు అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీస్ అధికారులకు, 100కు ఫోన్ చేయాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు సరైన ధ్రువపత్రాలతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ఒక సీసీ కోమెరా వంద మంది పోలీసులతో సమానమని ప్రధాన చౌరస్తాలో, గ్రామం ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతంలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత గుట్కా, జూదం, నాటుసారా, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఒకసారి పోలీసు కేసు నమోదు అయితే ప్రైవేట్ జాబ్ కూడా రాలేని పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ విద్యా సాగర్, నీల్వాయి ఎసఐ సుబ్బారావు, టిఎస్ఎస్‌పి సిబ్బంది, 50 మంది పోలీసులున్నారు.

# బెల్లంపల్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని యువకుని ఆత్మహత్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఐదేళ్ళ క్రితం ప్రేమ వివాహం చేసుకున్న ఒ యువకుడు కుటుంబాన్ని పోషించలేక తాగుడుకు బానిసై మంగళవారం రోజున ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వెంపేడ్ గ్రామానికి చెందిన ముత్యాల రమాకాంత్(30) అనే యువకుడు ఐదేళ్ళ క్రితం బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన చెన్న రాజయ్య-సరోజనల కూతురు చెన్న రవళిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఒక ఏడాది పాటు వేంపల్లిలో భార్యతో ఉన్న రమాకాంత్ నాలుగేళ్ల క్రితం బెల్లంపల్లిలో పని చేసేందుకు అత్త గారింటికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. బార్బర్‌షాప్‌లో పనిచేసే వాడని తెలిపారు. గత కొంతకాంటా తాగుడుకు బానిసై రమాకాంత్ కుటుంబాన్ని పట్టించుకునే వాడే కాదన్నారు. మంగళవారం ఇంట్లో నుంచి వెళ్లిన రమాకాంత్ ఆటో దిగి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఇంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడని తెలిపారు.ఘటనా స్థలాన్ని బెల్లంపల్లి వన్‌టౌన్ 1వ ఎస్సై ప్రవీణ్ కుమార్ పరిశీలించి మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.మృతుని కుటుంబికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలే శ్రేయస్కరయని లక్షెట్టిపేట ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దీపా వాహిని అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా లక్షెట్టిపేటలోని 12వ వార్డు గోదావరి రోడ్డు కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణాలు, బాలింతలతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు తల్లి పాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ పర్వీన్ సుల్తానా, అంగన్వాడీ టీచర్లు బి.సుగుణ, పి.శంకరమ్మ, పాల్గొన్నారు.

# డిగ్రీలో బి.ఏ గ్రూపుతో భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు

**-ప్రభుత్వ మోడల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా**

లక్షెట్టిపేట ప్రభాతవార్త



డిగ్రీలో విద్యార్థులు బి.ఏ గ్రూప్ చదివినట్లుయితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చునని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సిగ్నచర్ డే వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కొందరు విద్యార్థులు బిఏ తో మంచి భవిష్యత్ ఉండదనే అపోహాలు కలిగి ఉండటం సరికాదన్నారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు బిఏ గ్రూప్ అనేది ఎందో ముఖ్యమైదన్నారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్1,2 జాబ్స్‌తో నోబెల్ ప్రైజ్‌లు సైతం సాధించవచ్చున్నారు. స్వయంగా తన కూతురు కూడా బిఏ గ్రూప్‌లో డిగ్రీ చదవడం దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా వివరించారు. కరోనా వలన కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురైనప్పటికి కృంగి పొవద్దని విద్యార్థులకు హితవు పలికారు. అంతకు ముందు పలువురు అధ్యాపకులు తమ జీవిత అనుభవాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ అధ్యపకులను విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, అధ్యాపకులు శ్రీనివాస్, రామచంద్రం, సవిత, శ్రీలత, డాక్టర్ చంద్రశేఖర్, కుమార స్వామి, రాజలింగయ్య, మల్లేష్, నటరాజ్ కుమార్ సిబ్బంది శ్రీనివాస్ సన్ని తదితరులు పాల్గొన్నారు.

# తల సేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం

**-మధుసూదన్ రెడ్డి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి స్టేట్ ప్యాట్రన్ మెంబర్ వి.మధుసూదన్ రెడ్డి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల పిల్లల సహాయార్థము 11వేల రూపాయలను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రానికి విరాళాంగా అందజేశారు. ఈ సందర్భంగా వి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా వానయధితో బాధపడుతున్న పిల్లలకు ప్రతి నెల ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున మందుల నిమిత్తము రెడ్ క్రాస్ ఖర్చు పెడుతుంది. అందుకే వారికి సహాయార్థం ఈ విరాళాన్ని అందిస్తున్నట్టు వివరిస్తూ దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలను అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్ర ఇంచార్జి మధుసూదన్ రెడ్డి, జిల్లా చైర్మన్ కె.భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ చందూరు మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రక్తనిధి కేంద్ర సిబ్బంది, సూపర్‌వైజర్ తలసేమియా పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం

**-ఆగస్టు I ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు**

**-1000 కోట్ల రూపాయలతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**-గాజుల ముఖేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్**



మంచిర్యాల, ప్రభాతవార్త

మంగళవారం రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అన్ని ఏరియాలో ఆటో స్టాండ్ అడ్డాల పై పట్టణ కమిటి ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజుల ముఖేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు ముఖ్య అతథిగా హాజరై కేక్ కట్ చేసి మిఠాయి పంపిణి చేసి సీనియర్ డ్రైవర్లకు శాలువాతో సన్మానం చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ అసలైన నిరుపేద అంటే ఆటో డ్రైవర్ అని రెక్కాడితే గాని డొక్కాడని దయనీయమైన పరిస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని 1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఆటో కార్మిక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని ఆటో కొనుగోలు కోసం వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన ఆటో కార్మిక కుటుంబానికి 10 లక్షల రూపాయలు వచ్చే విధంగా ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొట్ట మధుకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు సుద్దాల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోలా రాజా గౌడ్, ముఖ్య సలహాదారు నరెడ్ల శ్రీనివాస్, తెలంగాణ బిసి జాగృతి జిల్లా అధ్యక్షులు మంచెర్ల సదానందం జిల్లా నాయకులు బోరే వెంకటేష్, కొక్కుల చంద్రయ్య, ఎండి సలాం, అంజయ్య, సదానందం, రియాజ్, శ్రీనివాస్, సత్యం, రవి, గట్టయ్య, సిద్దం రాజయ్య, తదితర సీనియర్ నాయకులు కార్మికులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సిద్దిక్, నికూరె నాగేందర్, ఆజాం ఖాన్, దుండ్ర వెంకన్న, జాడి శివారం, గురిజాల మహేష్,సునిల్, పోచం ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు

### ... గ్రామ గ్రామాన కేక్‌లు కట్ చేసి సంబరాలు
### ... సేవా కార్యక్రమాలు నిర్వహించిన టీఆర్ఎస్ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు





**కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు కోనేరు కృష్ణారావు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అలాగే గ్రామ గ్రామాన కేక్‌లు క్‌చేసి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, వేద పండితులు నరహరి శర్మ ఆధ్వర్యంలో కోనేరు కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఎంపీడీఓ కార్యాలయంలో...**

కాగజ్‌నగర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

**కోయవాగు గ్రామంలో...**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 17 కుర్చీలు, ఊర్దూ మీడియం విద్యార్థులకు బుక్స్, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు కలీం. కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణి...**

జిల్లా జడ్పీ వైస్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలను మంగళవారం ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సిద్దిక్, నికూరె నాగేందర్, ఆజాం ఖాన్, దుంద్ర వెంకన్న, జాడి శివారం, గురిజాల మహేష్,సునిల్, పోచం ట్రాక్టర్ అసోసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

*దహెగాం, ప్రభాతవార్త :*



దహెగాం మండలంలోని బీబ్రా గ్రామ పంచాయతీ పరిధిలోని దేవాజిగూడ గ్రామంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు 5 లక్షల వ్యయంతో కూడిన నూతన వాటర్ ప్లాంట్‌ను మంగళవారం రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కంబగోని సంతోష్‌గౌడ్, బీబ్రా సర్పంచ్ బండ్ల కృష్ణ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని త్రాగునీటి చేతిపంపు నుండి సుద్ద నీరు వస్తుందని అ నీరు త్రాని గ్రామంలోని ప్రజలందరూ అనారోగ్య బారిన పడుతున్నామని ఎమ్మెల్యే తెలియజేయడంతో సానుకూలంగా సర్పంచ్ వెంటనే దేవాజిగూడ గ్రామానికి నూతనంగా మినరల్ త్రాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు గ్రామస్థులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగేష్, విష్ణేష్, రమేష్, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈస్‌గాంలో ఘనంగా కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని ఈస్‌గాంలో యువ నాయకుడు బైరగోని రాజు ఆధ్వర్యంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఈస్‌గాం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్‌లు, బుక్స్, పెన్నులు కోనేరు కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోనేరు కృష్ణారావును బైరగోని రాజు శాలువాతో సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్, ఎంపిటిసి కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసి జాతీయ మహాసభను విజయవంతం చేయండి

*వాంకిడి, ప్రభాతవార్త :*



అభిఖభారత జాతీయ ఓబీసి 8వ మహాసభను విజయవంతం చేయాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. మహాసభ గోడపత్రులను బీసి సంక్షేమం సంఘం నాయకులతో కలిసి బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన తిరుపతిలోఇన ఎస్‌వి యూనివర్సిటి స్టేడియ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటల నుండి సభ ఉంటుందని ఈ సభకి పెద్ద ఎత్తున బీసి సంక్షమ సంఘం కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం గాజుల జక్కయ్య, బీసి సంఘం నాయకులు వైరాగడి మారుతి పేటల్ , గడ్డల శంకర్, అనుముల శంకర్, సిరికొండ సాయి కృష్ణ, ఆవిడపు ప్రణయ్, బొట్టుపల్లి ప్రశాంత్, సైదం నాగరాజు, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** కాగజ్‌నగర్‌లోని ప్రాజెక్టు కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీడిపిఓ (కాగజ్‌నగర్ ప్రాజెక్టు) బి. సురేఖ, భట్టుపల్లి పీహెచ్‌సి డాక్టర్ కౌసర్ తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. తల్లి పాలును మించిన ఆహారం మరొకటి లేదన్నారు. పిల్లలకు తల్లిపాలు ఇ్వకుండే భవిష్యత్‌లో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిం పట్టించాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్‌పి జిల్లా కోఆర్డినేటర్ రంజిత్‌కుమార్, మెప్మా కోఆర్డినేటర్ మోతిరాం, టీఎం ఉషా, గ్రామీణ పేదరిక నిర్మూలన (ఏపీఎం) ముక్వేశ్వర్, సెక్టార్ సూపర్‌వైజర్ భాగ్య, రమా వెంగల్దాస్, మాధవలి లత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ గంగారాం, ప్రాజెక్టులోని అంగన్‌వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.



# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

*కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :*



పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియాలో గల ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంల ప్రతీ మంగళశారం నిర్వహించే వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 22 మందిని పరీక్షలు చేయగా అందులో 14 మందికి ఆపరేషన్ అవసరమని కంటి వైద్య నిపుణులు తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి విడతల వారిగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ కంటి శుక్లాఉ ఉన్నవారు కంటి చూపు మందగించిన వారు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.

## ఈనెల 7 లోపు ఇన్స్పైర్ నామినేషన్స్‌లను పూర్తి చేయాలి

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



ఇన్స్పైర్ నామినేషన్‌లను ఈనెల 7లోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గని మాట్లాడారు. ఆసిఫాబాద్ మండలం లోని అన్ని యాజ మాన్యాల ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ నామినేషన్స్‌కు సంబంధించి కార్యాశాల నిర్వహించారు. అన్ని యాజమాన్యాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇన్స్పైర్ ఎగ్జిబీషన్ ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థుల వివరాలను నామినేషన్ చేయడానికి వీలుంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతీ పాఠశాల నుండి ఐదు నామినేషన్లు పూర్తి అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10000 ఉత్తమ ప్రయోగాలు ఎన్నిక చేయబడతాయని వీటిలో ప్రతీ ఒక్క ప్రాజెక్టుకి రూ. 10000 కేటాయిస్తారని దీనికి గాను ప్రతీ విద్యార్థికి సంబంధించి విద్యార్థి,తల్లిదండ్రుల పేర్లు తదితర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఎన్నిక అయి విద్యార్థులు, రాష్ట్ర స్థాయికి ఎన్నిక అవుతారని, రాష్ట్ర నుండి జాతీయ స్థాయికి 60 ప్రాజెక్టులకు ఎన్నిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికరాఇ కటుకం మధూకర్, మండల నోడల్ అధికారి ఉదయ బాబు, రిసోర్స్ పర్సన్‌లు, తిరుపతయ్య, వైరాగడే లక్ష్మణ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కార్డుల పాత విధానాన్ని అమలు చేయాలి

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*

భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం నుంచి వచ్చే గుర్తింపు కార్డుతో పాటు ఇన్సురెన్స్ కార్డు విషయంలో పాత విధానాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ మంగళవారం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో కార్మికులకు కార్మిక శిక్షణ అధికారి రవి నేతృత్వంలో కార్మిక చట్టాలపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు ప్రతీ ఒక్కరు ఇన్సూరెన్స్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు చేయించుకోవాలని అన్నారు. అయితే దీనిలో వేలి ముద్ర విధానంతో కొత్త విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీని వల్ల కార్మికులకు ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పాత విధానిన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొఠారి కమలాకర్, జిల్లా కోశాధికారి కవాల్కర్ ఆనందరావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### -టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో టీపీసీసీ పిలుపు మేరకు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా మంది చనిపోయిన ప్రభుత్వం కనీసం వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించకపోవడం దారుణమన్నారు. గత ఏడాది నుంచి రైతు రుణమాఫీ కాలేదన్నారు. రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొనే రాష్ట్ర ప్రభుత్వం వేల ఎకరాల పంట నష్టం జరిగిన స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనక తులసిరాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమాసే వెంకటరావు, మాజీ సర్పంచ్ మెస్రం నాగనాథ్, సేవాదల్ మండల అధ్యక్షుడు చాహకటి మానిక్‌రావు, నాయకులు గాయక్వాడ్ భగవాన్, సోన్‌కాంబ్లే, జితేందర్ సోన్ కాంబ్లే ప్రకాష్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## కనక లక్కేరావ్ మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు

### -బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
కనక లక్కేరావు మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం కనక లక్కేరావు మరణించగా విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు లక్కేరావు స్వగ్రామమైన తుమ్మగూడ వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరాడన బ్రహ్మనంద్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అంజాద్, మర్సుకోల తిరుపతి పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎంపీపీ



**బోథ్, ప్రభాతవార్త:**
మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి హరీశ్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే నూతన మండలంగా ఏర్పడ్డ సొనాలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - డాక్టర్ నయనతా



**జైనథ్, ప్రభాతవార్త:**
ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ నయనతా అన్నారు. మంగళవారం మండలంలోని బాలాపూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలాపూర్ గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు, జీఎల్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బేల ఎస్సైను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**బేల, ప్రభాతవార్త:**
మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాధికను మంగళవారం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు కలిశారు. అనంతరం ఎస్సైకు ప్రత్యేక చిత్రపటాన్ని బహూకరించారు. ఈసందర్భంగా ఎస్పీతో కలిసి ఎస్సై దిగిన ప్రత్యేక ఫొటోతో పాటు శాలువాతో సత్కరించి స్వీట్‌ను ఆమెకు తినిపించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రూప్‌రావు, బేల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు విటల్ దావుతాడే, యూత్ కాంగ్రెస్ డిస్టిక్ జనరల్ సెక్రటరీ ఎండి అఖిల్, యూత్ కాంగ్రెస్ బేల మండల వైస్ ప్రెసిడెంట్ విపిక్ టక్రే, యూత్ కాంగ్రెస్ బేల మండల ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బాపురావు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మద్దతుగా నరేష్‌యాదవ్



**బోథ్, ప్రభాతవార్త:**
బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని 16 రోజులుగా చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు నియోజక వర్గ నాయకుడు నరేష్ యాదవ్ తమ సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ప్రకటించారు. వీరితో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేష్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు

### -కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమ సమయంలో నిర్వహించిన సకల జనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషించారని, వారి ఆకాంక్షలకు తగ్గట్లుగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం హర్షణీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసూతన ఉద్యోగులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్, డీఎం కల్పన, నాయకులు సాజిదోద్దీన్, గంగారెడ్డి, పండ్ల శ్రీను, రాంకుమార్ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన గండ్రత్ సుజాత



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్‌రూరల్ మండంలో భారీ వర్షాలతో బుర్నూర్ గ్రామంలో పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లను, పంటపొలాలను అలాగే యాపల్‌గూడ, అంకోలి గ్రామాలలోని పంటలను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత సందర్శించారరు. వర్షంతో పంట సర్వం కోల్పోయిన రైతు తన పంటను చూపిసూతన ఏడస్తూ బాధను సుజాతకి చెప్పుకున్నారు. ఆమె వెంట కిష్టయ్య, ఆరె పోచన్న, ఆనంద్, నర్సింగ్, సురేష్, కన్య, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త తెలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్

### -ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త తెలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఆర్టీసీ సిబ్బంది తరపున ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌ని ఉట్నూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద వారిని ఆహ్వానించి ఆర్టీసీ సిబ్బందిల తరపున స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, సిద్దం రాజేశ్వర్, మూర్తి, దావుల రమేశ్, ప్రభాష్‌నాయక్, ఉట్నూర్ ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సుందరగిరిలో వైద్య శిబిరం



**జైనథ్, ప్రభాతవార్త:**
మండలంలోని సుందరగిరి గ్రామంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. డ్రై డే ఆక్టివిటీస్ చేశారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రైమరీ స్కూల్ విజిట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, హెచ్ఈఓ అనిత, ఏఎన్ఎం అనసూయ, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కౌన్సిలర్ సమస్యలను శాసనసభ సమావేశం ఆమోదించాలి

**-మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ రాము నాయక్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు అభివృద్ధి కోసం ఏడాదికి 50 లక్షల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిలిచిపోయిన నిధులు ప్రతి సంవత్సరం విడుదల చేయాలని, హైదరాబాద్‌లో చాంబర్ ఆఫ్ చైర్మన్ భవనాన్ని తక్షణమే మరమ్మత్తు పనులు చేసి ఉపయోగపడే విధంగా చేయాలని4 లేదా మున్సిపల్ నూతన విశ్రాంతి భవనం మంజూరు చేయాలని మహిళ కౌన్సిలన సభ్యులు వార్డులో పరిరక్షించడం కోసం స్కూటీ



వాహనం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చైర్మన్‌కు లక్ష రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని మున్సిపల్ కార్పొరేటర్లకు కౌన్సిలర్లకు 25 వేల రూపాయలు వేతనవ ఇవ్వాలని, 142 మున్సిపాలిటీలో ప్రతి కౌన్సిల్ సభ్యులకు పదివేల రూపాయలు శాశ్వత పింఛను మంజూరు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులందరికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించి హెల్త్ కార్డు అందించాలని, గత నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఈ 9 అంశాలను, తీర్మానం చేసి ఆమోదించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది. ముఖ్యమంత్రి కేసిఆర్ స్పందించి ఈ నెల అసెంబ్లి సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల తొమ్మిది అంశాలపై చర్చించి శాసనసభ సమావేశంలో ఆమోదించి, పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ రాము నాయక్ విజ్ఞప్తి చేశారు.

## కడెం వీరులకి సన్మానం చేసిన వినోద్ నాయక్

కడెం, ప్రభాతవార్త :



ఇటీవల వరదలకి కడెం డ్యామ్ పై నుంచి వరదనీరు ప్రవహించిన పరిస్థితిలో స్థానిక యువత ఎంతో ధైర్యం ప్రదర్శించి డ్యామ్‌గేట్లు తీసి కాపాడిన కడెం యువతకి ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం చేతులేత్తేసిన స్థానిక యువత డ్యామ్‌ని మేమే కాపాడుకుంటాం అని ఎంతో ధైర్యంతో గేట్లని పైకెత్తి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వీళ్లకి సన్మానం చేసుకొనే అదృష్టం రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకుని కడెం డ్యామ్‌పైన దృష్టి పెట్టాలని తెలిపారు. వరదలు వచ్చిన ప్రతీసారి దేవుడు వైపు చూసే పరిస్థితి వచ్చిందని, కేసీఆర్ ఇప్పటి వరకు కడెం పర్యనకి రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ముస్కు రాజు, సలీం మహమ్మద్, వాజిద్, భూషణం, రఫిక్, బబ్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా జగన్‌రెడ్డి

కడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ కడెం మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులుగా ధర్మాజీపేట్ గ్రామానికి చెందిన ఎర్ర జగన్ రెడ్డికి నిర్మల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డిలు కలిసి కడెం కాంగ్రెస్ నేతల సమక్షంలో నియామకపత్రంని జగన్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నికయిన జగన్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవికి సహకరించిన కడెం కాంగ్రెస్ నాయకులకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీని తనవంతుగా బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షులు బబ్లు కడెం అధ్యక్షులు రహీమ్, నాయకులు యాదగిరి జి.కుమార్, బ్రహ్మాచారి, రాజన్న, దాదా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై దృష్టి సారించండి

**- ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్**

ముధోల్, ప్రభాతవార్త :



గ్రామాల్లో పారిశుద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ ఆదేశించారు. మంగళవారం ముథోల్ మండలంలోని చించాల, వెంకటాపూర్‌లో పారిశుద్యం పనులను పరిశీలించారు. ఈసందర్భంగా నీటి తొట్టెలో బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేసి నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న దృష్ట్యా గ్రామాల్లో మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేష్‌బాబు, ఏపివో శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం, ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

ఏటూర్‌నాగారం, ఆగస్టు 1, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని పాగా అంకుల్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా దశ దిన కార్యక్రమానికి కావాల్సిన 50 కేజీల బియ్యాన్ని బీఆర్ఎస్ నాయకులు గండేపల్లి నర్సయ్య అందజేశారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మమల్లారెడ్డి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. ఖాజా పాషా, మాజీ మండల అధ్యక్షులు కూనూరు మహేష్ గౌడ్, మహిళా నాయకురాలు బండి లక్ష్మీ , కాళ్ల రామకృష్ణ, ఆరీఫ్, రాములు గౌడ్, లాలు, గంపల రవి, సమ్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేసిన మహిళలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండలంలోని పసర గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఇటీవల వరదల వల్ల సర్వం కోల్పోయిన 30 కుటుంబాలకు మంగళవారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు స్వచ్ఛందంగా నిత్యవసరాలైన వంట సరుకులు కొన్ని పంపిణీ చేశారు. పసర గ్రామానికి చెందిన యాస పూలమ్మ, సామ సరోజన, వెలిశాల ధనమ్మ, కొడిమాల జ్యోతి, కుంట వసుధ, మాచర్ల రజిత, మెస్ విజయ్‌కుమారి, నిమ్మల సుహాసిని, పిట్టల భాగ్యలక్ష్మి, ముంద్రాతి సరిత, సామ సమ్మక్కలు ఆర్థికంగా తలా కొంత డబ్బులు జమ చేసుకొని వరద బాధితులను ఆదుకోవాలని ఉద్దేశ్యంతో 30 కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు మహిళలు తెలిపారు. గ్రామంలో మహిళలు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## రైతాంగానికి న్యాయమే జరుగుతుంది

గోవిందరావుపేట ప్రభాతవార్త:

అకాల వర్షాలు వరదలకు దెబ్బతిన్న భూముల రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఏడీఏ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని అమృతండా, కర్లపల్లి, లక్ష్మీపురం, మెద్దులగూడెం గ్రామాల్లో గుండ్లవాగు పరివాహక ప్రాంతంలో దెబ్బతిని కోతకు గురై ఇసుక మెటల్ వేసిన భూములను మండల వ్యవసాయ అధికారి కే.జితేందర్‌రెడ్డితో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం నాట్లు వేసిన పొలాలు, నాట్లు వేయబోయే పొలాలు కూడా వ్యవసాయానికి అక్కరకు రాకుండా పోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదేశానుసారం తాము సర్వే ప్రారంభించినామని త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. రైతులకు న్యాయం జరిగేందుకు వ్యవసాయ శాఖ శక్తి వచంన లేకుండా కృషి చేస్తుందని, ప్రస్తుత వ్యవసాయంలో రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు సాగాలని సూచించారు.



## స్కూల్ స్వీపర్ల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

**-సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలి**

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**-స్కూల్ స్విపర్స్ వర్కర్స్ యూనియన్(సిఐటియూ) జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్**




మంచిర్యాల, ప్రభాతవార్త

ప్రభుత్వ స్కూల్ స్విపర్స్ వర్కర్స్ యూనియన్(సీఐటియూ) ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 10వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి హైవే చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసామెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ స్కూల్ స్విపర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా కారిమకుల సమస్యలు పరిష్కరించకపోవడం చాలా దారుణం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అసెంబ్లి సమావేశాల్లో స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనం 26,000 చెల్లించాలి. చనిపోయిన వర్కర్ల కుటుంబాలను ఆదుకోవాలి. 25 లక్షలు ఎక్స్‌గ్రెషియా చెల్లిస్తూ ఆ కుటుండాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. పదివేల ఐదువందల రూపాయలు పెన్షన్ చెల్లించాలి. తదితర సమస్యలు పరిష్కారం చేయాలి లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రమేష్ నారాయణ స్కూల్ స్వీపర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, వెంకటేష్ జిల్లా కోశాధికారి, గంగన్న, వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు, లింగన్న, పద్మ జిల్లా సహాయ కార్యదర్శులు, సభ్యులు కొమురయ్య, బయ్యాన్న, సత్తన్న, రామన్న, శంకర్, గంగమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలు



కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కోనేరు నిత్యాన్నదాన సంత్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి కోనేరు కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అదే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాగజ్‌నగర్ మండలానికి చెందిన రైతులకు ఆగ్రో రైతు సేవా కేంద్రం వారు కార్పొరేట్ సోషన్ రెస్పాన్సిబిటి సబ్సీడి కింద అందజేస్తున్న చార్జింగ్ స్ప్రే పంపులు జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ ఖాన్, మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, వంజిరి సర్పంచ్ ముంజం రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్‌ని కలిసిన ప్రభుత్వవిప్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

చెన్నూర్ నియోజకవర్గంలోని సింగరేణికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికై హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్‌ని కలిసిన ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, ముఖ్యమంత్రి ఆశీస్సులతో రామకృష్ణాపూర్ పట్టణంలో జీవో నెం 76 ద్వారా అందిస్తున్న ఇండ్ల పట్టాలకు సంబంధించి గతంలో చేసిన సర్వేలో పలు కారణాల వల్ల ఆగిపోయిన భగత్ సింగన నగర్, రాజీవ్ నగర్, శివాజీ నగర్, జవహర్ నగరన, శ్రీనివాస్ నగర్, మల్లికార్జున నగర్, గంగాకలనీ, విద్యా నగరన, ఆర్కె -4 గడ్డ, పోస్ట్ ఆఫీస్ లైన్‌లకు చెందిన భూముల క్రమబద్ధీకరణ చేయుటకు రెవెన్యూ డిపార్ట్ మెంట్‌ను ఆదేశించాల్సిందిగా కోరడమైనదని తెలిపారు. దీనివల్ల అదనంగా మరో 1200 గృహాలకు ఇండ్ల పట్టాలు అందించనున్నారు. ఇప్పటికే పట్టణంలో ఆరు విడతల్లో భాగంగా 3035 గృహాలకు ఇండ్ల పట్టాలు అందించారు. మందమర్రి పట్టణం రామకృష్ణా నూర్ పట్టణంలోని సింగరేణ వార్డులలో ఇప్పటికే నిధులు మంజూరు చేయబడి కొనసాగుతున్న పనులు మరింత వేగవంతం చేయవలసిందిగా కోరారు. సీసీ, బీటి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు, సానిటేషన్ సింగరేణి ఏరియాలోని పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, క్యాతన్‌పల్లి మున్సి పాలిటీ రెండవ వార్డులోని జ్యోతినగర్‌లో నిర్మించనున్న కేసిఆర్ అర్బన్ ఎకో పార్క్ కోసం సింగరేణి నుండి 30 ఎకరాల భూమి అప్పగించాలని కోరామన్నారు. ఎమ్మెల్యే కోరిన అంశాలపై సింగరేణి సిఅండ్ఎండి సానుకూలంగా స్పందిచారని తెలియజేశారు.

## ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### -జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని నీరటి రాజేశ్వరి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మైనారిటీస్ అభ్యర్థులకు 2023-24 విద్యా సంవత్సరంలో 100 మందికి (ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, జైన్, బుద్దిస్ట్, పార్శి)లకు యు.పి.ఎస్.సి-సివిల్ సర్వీసెస్-2024 పరీక్ష కొరకు తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షన కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు అన్ని రిజర్వ్ కేటగిరిలలో దివ్యాంగులకు 5శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, స్టడీ సర్కిల్లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్, ఆప్టిట్యూట్ టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారణ/ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని 28వ తేదీన ఉదయం 10గం॥ల నుండి మధ్యాహ్నం 12గం॥ల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల(బాలికల)లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఫోన్‌నెం. 040-23236112లో సంప్రదించవచ్చని తెలిపారు.

## మైనార్టీలకు గ్రూప్ 3 పరీక్షలకు ఉచిత శిక్షణ

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మైనార్టీలకు గ్రూప్ 3 పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంఓఏమ శాఖ అధికారి సజీవన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగులకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి గాను అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 6లోపు అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న పత్రంను జిల్లా మైనార్టీల శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టరన కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేషస్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో 21 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 6 మందికి శస్త్రచికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త





జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ తెలిపారు. మంగళవారం జిల్లాలోనిఒ నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లు, అనుకూలమైన పరిస్థితులు గల 50 లోపు సంఖ్య ఉన్న ప్రాథమిక పాఠవాలల్లో గోబర్ గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. 1నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాయడం, చదవడం లాంటి నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వార్షిక పరీక్షలలో 10వ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి అనువైన ప్రణాళికలు రూపొందించాలని, అభ్యాసనలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారు ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో వినూత్న మైన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో వ్యాసరచన, వక్తృత్వము, చిత్రలేఖనము మొదలైన నైపుణాల్యలు మెరుగుపడేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, సమగ్ర శిక్ష మంచిర్యాల కో-ఆర్డినేటర్లు, కె.చౌదరి, పి.శ్రీనివాస్, ఎ.సత్యనారాయణ మూర్తి, కోటపల్లి మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రాజగోపాల్, రఘుబాబు, రీసర్చ్ పర్సన్లు ఖాధర్, అర్చన పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం చేసిన ఆర్టీసీ కార్మికులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆర్టీసీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసనందుకు మంగళ వారం రోజు నిర్మల్ డిపో మేనేజర్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగు లంతా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వచ్చినందుకు సంతోషంగా ఉందని, ఇదే ఉత్సాహంతో పనిచేస్తూ సంస్థను మరింత లాభాల బాటలో నడిపిస్తామని ఆయన తెలిపారు. 3 నెలల నుంచి మన డిపో ఆదిలాబాద్ రీజియన్‌లోనే ప్రథమంగా ఉందని స్టేట్ అవార్డులు కూడా తీసుకోవడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్,శ్రీకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ

దహెగాం, ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని అయినం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏఈఓ వెన్నల రైతుల నుండి రైతు భీమా దరఖాస్తులను స్వీకరించారు. రైతు భీమా పెండింగ్ లిస్ట్‌ను గోడకు అంటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతు భీమా చేసుకోని , కొత్తగా పట్టా పొందిన వారు తప్పకుండా రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు రైతు భీమా దరఖాస్తు చేసుకోని రైతులందరూ ఆగస్టు 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని 18 నుండి 59 సంవత్సరాల వయసు పట్టా కలిగిన రైతులందరూ అర్హులని , నామినికి మైనర్ చెల్లదని, 18 సంవత్సరాలు నిండిన వారు ఎనామినిగా ఉండవచ్చని తెలియజేశారు. పట్టాదారు మరణిస్తే నామినికి ప్రభుత్వం నుండి రైతు భీమా ద్వారా 5 లక్షల రూపాయలు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆగస్టు నెల 5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



ప్రజలకు ఉపయోగపడే విధంగా నూతన ఆవిష్కరణలతో పాటు ప్రజలలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వ చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేందకు అభ్యర్థులు ఈ నెల 5వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా పౌరసంబంధాల అధికారి వై.సంపత్ కుమార్, ఈ.డి.ఎం సునిల్, తహసిల్దార్ పిన్న రాజేశ్వర్‌లతో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ, ఓత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ప్రభుత్వం గత 5సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాలో ఒకేసారి ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సమించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థులు, వ్యవసాయ రంగం, సూక్ష్మ-చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు అంగీకరించబడతాయని తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాఖ్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, 6 ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్ వయస్సు, వృత్తి, చిరునామా తదితర వివరాలను ఈ నెల 5వ తేదీలోగా మొబైల్ నెంబర్ 9100678543కు వాట్సప్ చేయాలని తెలిపారు. అందిన దరఖాస్తుల పరిశీలన అనంతరం 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్టీఐ అధ్యక్షులు బాబా శ్యాం అన్నారు. మంగళవారం సీజనల్ వ్యాధులతో ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరిన రోగులనూ పూర్ణచందర్ నాయక్ యువసేన సభ్యులతో కలసి రోగులకు పరామర్శించారు. పండ్లను ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉపేందర్ డాక్టర్ మహేందర్, రఫీఖ్, సల్లద్దీన్, సోయాల్, సమీర్ పాల్గొన్నారు.